www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 8 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రజా ఉద్యమాల్ని బలపరచండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. తోటపల్లి గూడూరు మండలం, పేడూరు గ్రామ సిపిఎం శాఖా కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రజా విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మూలం రమేష్, సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించే సిపిఎం అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం పేడూరు గ్రామ కమిటీ సభ్యులు రాధయ్య, రమణమ్మ, అజ్మ, కొరివి సురేంద్ర, సతీష్, సౌజన్య, పార్టీ సానుభూతిపరులు, ప్రజలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాట్లాడుతున్న మూలం రమేష్

కృష్ణపట్నం ఉనికి కోల్పోతుందా..?

ఆసియాలోనే అతిపెద్ద కృష్ణపట్నం పోర్టు తన ఉనికిని కోల్పోతోంది. దిగుమతి, ఎగుమతులతో భారీగా లాభాలు సంపాదించి పెట్టిన ఈ పోర్టు ఇప్పుడు పక్కచూపులు చూస్తుంది. జిల్లా ప్రజలు, కమ్యూనిస్టుల పోరాడి సాధించుకున్న పోర్టును ఇప్పుడు అదానీ అధోగతి పాలు చేస్తున్నారు. పోర్టు వస్తే తమ పిల్లలకు ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని భూములిచ్చిన రైతులు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోర్టు అక్కడే ఉన్నప్పటికీ గతంలో ఉన్న వైభవం కనుమరుగు కానుంది. కంటైనర్ టెర్మినల్ దాదాపు తరలిపోయిందని తెలుస్తోంది. ప్రభుత్వం కుంటి సాకులు చెబుతున్నా ఇప్పటికే 80 శాతం కంటైనర్ ఎగుమతులు, దిగుమతులు తగ్గినట్లు సమా చారం. ఉపాధి కోల్పోయి వేలాది కుటుంబాలు వీధిన పడు తున్నాయి. ప్రభుత్వానికి భారీగా పన్నులు తగ్గాయి. వేలాది ఎకరాల భూములు బీళ్లుగా మారనున్నాయి.

..భారీగా తగ్గిపోయిన ఎగుమతి, దిగుమతులు
..కంటైనర్ టెర్మినల్ కథ ముగిసినట్లే ..!
..ఒక్క బెర్త్ నిర్మించని అదానీ కంపెనీ
..పరిసర ప్రాంతాల్లో దుమ్ము, దూళి
..ఉద్యోగులు భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఆసియాలోనే అతిపెద్ద పోర్టు కృష్ణపట్నం. జిల్లా ప్రజలు, వామపక్షాల పోరాట ఫలితంగా ఇక్కడ ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా యువతకు ఉపాధి, ఉద్యోగం లబిస్తుందని భావించారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాగా అభివృద్ధి చేశారు. నవయుగ కంపెనీ దీనిని నడిపించింది. 44 బెర్తులు సామర్థ్యం కలిగిన ఈ పోర్టులో 14 బెర్తలకు నవయుగ కంపెనీ నిర్మించి, అదానీ రెండేళ్ల క్రితం ఈ పోర్టు స్వాధీనం చేసుకున్నా అప్పటి నుంచి ఒక్క బెర్త్ కూడా నిర్మించలేదు. కొత్త వాటిని తీసుకురాకపోగా, ఉన్నవాటికి మంగళం పాడుతున్నారు. దేశంలో 12 ప్రధాన పోర్టులుంటే అందులో చెన్నయ్, విశాఖపట్నం, ముంబయ్ పోర్టులో పోటీ పడుతూ కృష్ణపట్నం పోర్టు ముందుకుపోతుంది. ఇక్కడ నుంచి కొలంబో, అమెరికా, షాంగై,. సింగపూర్‌లకు ఎగుమతులు సాగుతున్నాయి. చైనా, మలేషియా, యుఎఇ , దుబాయ్, థాయ్‌లాండ్ నుంచి దిగుమతులు సాగేవి. ప్రధానంగా కృష్ణపట్నం నుంచి బియ్యం, పొగాకు, గుంటూరు మిరప, పత్తి, రాయి. రొయ్యలు, ఇనుప ఖనిజం ఎగుమతులు బాగా సాగేవి. తిరుపతి జిల్లా శ్రీ సిటీ నుంచి మోటారు పరిశ్రమలకు సంబందించిన పరికరాలు, పేపర్ రోల్స్, వైట్ సిమెంట్, సోలార్ ఫ్యానల్స్, ఫర్నీచర్, ఎల్ఇడి లైట్లు, ముడి పామాయిల్, కెమికల్స్ విదేశాల నుంచి దిగుమతి జరుగుతున్నాయి. 2006 -2019 వరకు దిగుమతులు, ఎగుమతులు పెరుగుతూ వచ్చాయి. 2019 కాలంలో ఏడాదికి 6 లక్షల కంటైనర్లు ఇక్కడ నుంచి ఎగుమతి, దిగుమతి అయ్యేవి. సుమారు రూ.9 లక్షల కోట్లు ప్రతేడాది వ్యాపారలావాదేవీలు సాగేవి. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యి కోట్ల రూపాయలు స్టేట్ టాక్స్ రూపంలో ఆదాయం వచ్చే పరిస్థితులుండేవి. రెండేళ్ల క్రితం ఆదానీ చేతికి పోర్టు వెళ్లిన తరువాత కంటైనర్ బాగా తగ్గాయి. 2019-21 కాలంలో 4 లక్షల కంటైనర్లు, రూ.5 లక్షల టర్నోవర్‌గా లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.500 కోట్లకు పడిపోయినట్లు సమాచారం.కంటైనర్ టెర్మినల్ పని దాదాపు తగ్గిపోయిందనే చెప్పాలి. కంటైనర్ రాకపోవడంతో ఇక్కడ నుంచి ఇనుప ఖనిజం, బూడిద, ఇతర దుమ్ము, ఖనిజాలు మాత్రం రవా ణా సాగుతోంది. దీంతో కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో ప్రజలు బూడిదలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

ఖాళీగా ఉన్న కంటైనర్ టెర్మినల్

పోర్టులో ఉపాధి కోల్పోతున్నాం-హేమంత్

కృష్ణపట్నం పోర్టులో ఎగుమతులు, దిగుమతుల భారీగా తగ్గిపో యాయి. ఇక్కడ పనిచేసే ఉద్యోగుల, ఉపాధి పొందుతోన్న యువత ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కల్లబొల్లి మాటలు చెబుతోంది. వాస్తవాలు చెప్పకుండా మభ్య పెడుతున్నారు. ఒకప్పుడు భారీగా వచ్చే కంటైనర్‌లతో లారీ యజమానులు, డ్రైవర్లు, వ్యాపారులు, చిన్న పనులు చేసుకునే వారు బాగుండేది. కొద్ది రోజులుగా 80 శాతం ఎగుమతులు తగ్గిపోయాయి. పది వేల మంది వరకు ఉపాధి కోల్పోయారు. కొందరు ఖాళీగా తిరుగుతుండగా, మరికొందరు ఊరు వదిలి వెళ్లిపోయారు. కొద్ది మందికి మాత్రమే అక్కడ సర్దుబాటు చేశారు. ప్రభుత్వం కంటైనర్ టెర్మినల్ తరలిపోకుండా చూడాల్సిన అవసరం ఉంది.

నేడు పోర్టుకు అఖిలపక్ష నేతలు..!

కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలింపు విషయంలో పోర్టు యాజమాన్యం చెబుతోన్న అబద్దాలు, వాస్తవాలు ఏమిటనే విషయమై టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నాయకులు దామా అంకయ్య తదిరతులు పోర్టు సిఇఒను కలవనున్నారు. నేడు ఉదయం ఆయనతో భేటి తరువాత అఖిల పక్ష భవిష్యత్తు కార్యక్రమాలు ప్రకటిస్తామని నేతలు చెబుతున్నారు. ప్రభుత్వ మాత్రం కంటైనర్ టెర్మినల్ తరలిపోతుందని అంటుంది. ఏం జరుగుతుందో కొద్ది రోజులు గడిస్తే తెలుస్తోంది.

మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి కాలంలో విద్యుత్తు వినియోగం అధికంగా ఉంటుంది,ఈ నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో ఏర్పడే అంతరాయాన్ని అధిగమించేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం విద్యుత్ భవన్ లోని నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో అధిక లోడ్ ఉన్న ప్రాంతాలల్లో అదనపు (ఇంప్రూమెంట్) ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రస్తుతం భక్తవత్సలనగర్, హరనాథ్ పురం, కోటమిట్ట , డైకస్ రోడ్ సెక్షన్స్‌లో ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటి వరకు 6 అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుచేశామని త్వరలోనే అన్ని సెక్షన్స్ లో ఏర్పాటుచేస్తామన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు దాదాపు రూ.25 లక్షలు ఖర్చు చేశామన్నారు. అదనపు ట్రాన్స్‌పార్మర్స్ ఏర్పాటు కు అన్ని విధాలా సహకరించిన ఏపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు, జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ వి.విజయన్‌లకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వినియోగదారులు విద్యుత్ కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న 9133331912 వాట్సప్ నెంబర్ కు వాట్సప్ చేయొచ్చన్నారు. అంతే కాకుండా ప్రతి సెక్షన్‌కు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు ఉన్నాయని వాటికి కూడ ఫోన్ చేసి తెలుపవచ్చని తెలియచేశారు.

కంటైనర్ టెర్మినల్ వ్యవహారంలో

అబద్ధాలు చెబుతున్న మంత్రి కాకాణి, సిఇఒ

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్ తరలింపు విషయంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పోర్టు సిఇఒలు ఇద్దరు పచ్చి అబద్దాలు చెబుతున్నారంటూ అఖిల పక్షం నాయకులు మండిపాటు ప్రదర్శించారు. బుధవారం నగరంలోని జెట్టి శేషా రెడ్డి కల్యాణ మండపంలో కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ఆధారిత ఉద్యోగులతో కలిసి సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన పలు రాజకీయ పార్టీల నాయకులు కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం నష్టపోతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టీపట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. వేలాదిమంది ఉద్యోగులకు ఉపాధి నిచ్చే కంటైనర్ టెర్మినల్‌ను మూసివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఇప్పటికే పోర్టును మూసేస్తున్నట్లు అన్లైన్ సందేశాలను పోర్టు యాజమాన్యం పంపించిందన్నారు. ఈ దుర్మార్గాన్ని అడ్డుకొనేందుకు నేడు అఖిలపక్షం నాయకులు తో కలిసి సిఇఒకు వినతి పత్రం అందజేస్తామన్నారు. ఈ సమయంలో అఖిల పక్షం నాయకులకు సిఇఒ చెప్పే సమాధానం బట్టి తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటా మన్నారు. పరిశ్రమలు తరలిపోతున్నా, వేల మంది ఉద్యోగస్తులు రోడ్డున పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోక పోతే తాము చూస్తూ ఊరకోం...పోరాటాలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ,సీపీఐ,సీపీఎం, జనసేన పార్టీలు ,టీడీపీ నేతలతో కలిసి పద్ధతిగా పోరాటానికి సిద్ధమవుతామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి, కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీ.జే రావు ఉద్యోగస్తులకు ఇచ్చిన మాట మీద నిలబడాలని, పోర్ట్ మూసేస్తున్నట్లు మీరు పంపిన ఇ మెయిల్స్ నిజం కాదా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాస్తవానికి పోర్టు మూసివేస్తున్నట్లు ఇ మెయిల్స్ పంపినది నిజం కాకపోతే ఏడాదికి సరిపడా షెడ్యూల్డ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కంటైనర్ టెర్మినల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న వేల కుటుంబాలకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సిఇఒ ఈ వ్యవహారంపై ఖచ్చితమైన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు, బూడిద, కంటైనర్తో నెల్లూరు, ముత్తుకూరు కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా రన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు వైద్య చికిత్సల కోసం ప్రయివేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారని, ప్రభుత్వానికి ఇవేమీ పట్టడం లేదన్నారు. సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు, జనసేన నాయకులు బి.సురేష్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఫయాజ్, ఏఐటియుసి నాయకులు శంకర్‌కిషోర్, షాన్‌వాజ్, కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు బి. రామారావు, హేమంత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టు నిర్వాసితుల గోడు పట్టించుకోరా..

ప్రజాశక్తి-గుడ్లూరు

మా గ్రామాన్ని ఖాళీ చేయండి లేదా అంతవరకు వెంటనే మాకు ప్యాకేజీ ఇవ్వండి అని కర్లపాలెం గ్రామస్తుల చేస్తున్న ఆందోళన మూడవ రోజుకు చేరింది. మూడు రోజుల నుంచి పనులు ఆగిపోయాయి. పనులు ఆగిన గ్రామస్తుల గోడు వినమని చెప్పిన అధికారులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వ అధికారులు ఎవరు కూడా రాలేదు. పోర్టు ప్రారంభంలో అనేక మాయమాటలు చెప్పారని కానీ ఒక్కటి కూడా అమలు జరపలేదని కర్లపాలెం మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏరు దాటిన దాకా ఓడ మల్లన్న , ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న సామెత గుర్తుకు వస్తుందని మహిళలు వాపోయారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపల రమణయ్య, బాలాజీ, మీరయ్యా, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ఆందోళన కారులను ఉద్దేశించి మాట్లాడారు. పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం అధికారులు చెప్పి నట్లు విన్నామని, కానీ ప్రభుత్వం మాత్రం మమ్ములను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు నిర్మాణం పనులు వలన, దుమ్ము ధూళి వలన, సముద్రంలో వేసే రాళ్ల ధ్వని వలన తాము అనారోగ్య పాలోతున్నామన్నారు. వెంటనే కర్లపాలెం గ్రామాన్ని ఖాళీ చేయించాలని, అప్పటి వరకు 30శాతం రివైజ్ చేసి ఇండ్ల ప్యాకేజీ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.2024సంవత్సరం ఆధారంగా, 18సంవత్సరాలు నిండిన వారందరికీ, ప్యాకేజీ ఇవ్వాలని, కరువు భత్యం ప్యాకేజీ కుటుంబానికి రోజుకు రు.700ఇవ్వలని, ప్రతి కుటుంబానికి ఇంటికి ఒక ఉద్యోగం ఇ వ్వ లని, వేటకు అనుకూలంగా జెట్టి లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో చాపల రమణయ్య, చాపల బాలాజీ, చాపల మీర య్య, చాపల శ్రీను, చాపల శ్రీనివాసులు, మహిళలు సింగోతు పద్మ, నెల్లూరు శ్యామల, చాపల సుజాత, నెల్లూరు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

గ్రామ జల సంఘాల ద్వారా జల్ జీవన్ మిషన్ పనులు

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామాల్లో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను స్వయం సహాయక సంఘాల్లోని మహిళలతో ఏర్పాటైన గ్రామ జల సంఘాల ద్వారా చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్, టెన్త్, ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు, జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైఎస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ, జగనన్నకు చెబుదాం, సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు, చుక్కల భూములు, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై జిల్లా అధికారులు, ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనుల విధివిధానాలపై ఈనెల 10 లోపు గ్రామ జల సంఘాలకు అవగాహన, శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జల సంఘాల ద్వారా చేపట్టనున్న పనులకు అంచనాలు తయారు చేయాలని, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డి ఈ నుంచి సాంకేతిక అనుమతి పొందాలన్నారు. అలాగే జల సంఘాల పేరుతో బ్యాంక్ అకౌంట్ ప్రారంభించి, ఈఈ అనుమతి పొందిన తర్వాత పనులను ప్రారంభించాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా అర్జీదారులు సంతప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. గత వారం 14 అర్జీలు రీఓపెన్ అయ్యాయన్నారు. అన్ని శాఖల హెచ్ ఓ డి లు, నోడల్ ఆఫీసర్లు జగనన్నకు చెబుదాం అర్జీలను ప్రతిరోజు పరిశీలించి సరైన పద్ధతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయండి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎంపిక చేసిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులకు సూచించారు. ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్, చుక్కల భూములు, రీ సర్వే తదితర పెండింగ్ రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్, డ్వామా పీడీలు నాగరాజు, వెంకట్రావు, డిఇఒ గంగాభవాని, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరావు, మహేశ్వరుడు, డిప్యూటీ సిఇఒ చిరంజీవి, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఇలు కృష్ణమోహన్, రంగవర ప్రసాద్, అశోక్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

కిట్లు పంపిణీ చేస్తున్న ఆదికారులు

'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడత ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ని సంపూర్ణ రోగ రహిత రాష్ట్రంగా నిలపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం అని కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి అన్నారు. కందుకూరు 3వ సచివాలయం నల్లమిల్లి వారి తోటలో జరిగింది.జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సకాలంలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. జె సిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభం అవుతుంది కాబట్టి సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సిబ్బంది అనారోగ్యం వల్ల బాధపడే ప్రతి ఒక్కరికీ వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి సలుపుతున్నది అందరూ బాధ్యత వహించి సహకరించాలని మనవి చేశారు. శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి పర్యవేక్షణలో కందుకూరు అర్బన్ పరిధిలోని సచివాలయంలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఫలితాలు ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఉద్దేశం అన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం అందాలని జరుగుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనవి చేశారు. మెడికల్ క్యాంపులో వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ డాక్టర్, ఆర్థోపెడిక్, కంటి డాక్టర్, చిన్న పిల్లల డాక్టర్ పాల్గొన్నారు. రోగులను పరీక్షించి తగిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, మున్సిపల్ డిఇ రమేష్, ఎఇ లోకేష్ ,. పాశం కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ షకీలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలు, బాలింతలకు అందించే వైఎస్సార్ బలవర్ధకమైన పోషకాహారం కిట్టుతో తయారు చేసిన వంటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మెడికల్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మందుల పంపిణీ సక్రమంగా జరగాలి

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల సమన్వయ సమావేశం మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచవరం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. డి జువారియా భాను మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ శుక్రవారం జరిగే ఈ కార్యక్రమంలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ అంగన్వాడి కేంద్రాల్లో, మండల ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎయిడెడ్ స్కూల్లలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలలో ప్రతి ఒక్కరికి మింగించాలని తెలిపారు. మండల పరిధిలో అన్ని సెంటర్లలో సంబంధిత బాధ్యులను కేటాయించడం జరిగిందని తెలిపారు. డీవార్మింగ్ మాత్రలు పిల్లలు కిషోర్ బాలలలో శారీరిక మానసిక అభివద్ధికి దోహద పడుతుందని తెలిపారు. మండలంలో అన్ని ఇన్స్టిట్యూషన్లకు మందులు పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూడాలని ఉప విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాసరావు అన్నారు. పట్టణ మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో అన్ని టెక్నికల్ కాలేజీలు, నర్సింగ్ ,డిగ్రీ కాలేజీలలో వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు , ఎం పి హెచ్ ఈ ఓ, షేక్ ఆరిఫుల్లా, పీహెచ్ఎన్ ఐ.పద్మావతి , హెల్త్ సూపర్వైజర్ ఎం. శ్రీనివాసరావు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నాలుగేళ్ల నుంచి నిరు పేదలకు, వితంతవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెలా 1వ తారీకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు పేదవారి కోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు



మండప నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్ని ర్మాణం శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. 4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండప నిర్మాణానికి బుధ వారం కీర్తిశేషులు పాలూరి శ్రీనివాస రావు జ్ఞాపకార్థం తల్లిదండ్రులు పాలు రాధాకృష్ణమూర్తి, కృష్ణవేణి రూ.25125 నగద రూపంలో, దేవకి సుబ్బారావు భార్య సుశీల రూ.5116నగదు రూపంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమి రెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై కందుకూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళ డిఎస్‌సి పేరుతో నిరుద్యోగులను మరోసారి వంచించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలోని 4వ వార్డు సాయిబాబా గుడి ప్రాంతంలో బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అధికార పక్షమైనా, ప్రతిపక్ష, ఏ పార్టీ అయినా సరే రానున్న ఎన్నికల్లో బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, ఆ విధంగా జరగని పక్షంలో తమ సామాజికవర్గం అంతా ఏకమై ఎన్నికలను బహిష్కరిస్తామని బి.సి సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్‌యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం నగరంలో ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కులగణణ చేయడం ఎందుకని ప్రశ్నించారు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీలు తమకు జనాభా ప్రాతిపదికన రాజకీయ హక్కు కల్పించాలని అడిగినప్పుడు గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం సాధికారత సర్వే అని ప్రారంభించి కుల సమీకరణ చేసిందన్నారు. దీనికి సంబంధించిన గణాంకాలు ప్రభుత్వం వద్ద చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు. అయినప్పటికీ బి.సిలకు జిల్లాలో రాజకీయ ప్రాముఖ్యతను కల్పించలేని దుస్థితిలో రాజకీయ పార్టీలున్నాయని చెప్పుకోవడం చాలా బాధాకరమన్నారు. బిసిలు ఆర్థికంగా బలవంతులు కాదనా..బిసిలు దేనిలో తక్కువని రాజకీయ పార్టీల అధినేతలను ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రి అనీల్‌కుమార్‌ను ఒక సామాజిక వర్గం వత్తిడి కారణంగా అధికార పార్టీ ఈ ప్రాంతం నుంచి పల్నాడు ప్రాంతానికి తరిమివేయడం ఎంత వరకు న్యాయమన్నారు. అదే పల్నాడు ప్రాంతమైన గురజాల నుంచి వైజాక్ దాకా, వైజాక్ నుంచి నెల్లూరు వరకు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు మొత్తం అధికార పార్టీకి దూరం అవుతున్నారని గుర్తు చేశారు. యాదవ సామాజిక వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్రోహం చేస్తున్నారని అర్థమౌతుందన్నారు. రాష్ట్రంలో 300 మంది బిసిలను ఈ ప్రభుత్వ హయాంలోనే చంపవేయబడ్డారని గుర్తు చేశారు. బిసిలకు పెద్దపీత వేస్తున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వం ధనిక వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులకు ఎంపి సీట్లు కేటాయించినట్లు ప్రకటించుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీకి బిసిలు అనుకూలంగా ఉన్నారని,బిసిలకు పెద్దపీత వేయాలని,జిల్లాలో బిసిలకు ఎందుకు సీట్లు కేటాయించలేకపోతున్నారని ప్రశ్నించారు. బి.సిలు ఆర్థికంగానైతేనేమీ, అంగబలంలో అయితేనేమీ తాము సిద్ధంగా ఉన్నామన్నారు.బిసిలకు సీటు కేటాయిస్తే యాదవులు పెద్దన్న పాత్ర తీసుకోని గెలిపించుకోనేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సమావేశంలో పలు పార్టీలకు చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఒట్టూరు సంపత్‌యాదవ్

టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అన్నమయ్య జిల్లా కంభం వారి పల్లి మండలం, ఎంవి పల్లి గ్రామం వద్ద ఎర్రచందనం స్మగ్లర్లు టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేష్ ను కారుతో ఢీ కొట్టి చంపడం దారుణమని, ఈ ఘటనను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు.

బుధవారం ఈమేరకు పత్రికలకు సిపిఎం జిల్లా కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ ఘటనకు కారకులైన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లర్లు పెట్రేగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరించడం గర్హనీయమన్నారు. మరణించిన టాస్కోర్స్ కానిస్టేబుల్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపే ఉన్నారని... చంద్రబాబు నాయుడు తోనే సంక్షేమం తో పాటు, అభివద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని దీంతో టీడీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29, 30 డివిజన్ల నుంచి పలువురు వైసిపి నేతలు నారాయణ యాదవ్, రమేష్ యాదవ్, చెన్నా యాదవ్ వీరి మిత్రబందం నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో బుధవారం చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ వైసిపి ముఖ్య నేతలు చాలామంది నెల్లూరు రూరల్ తెలుదేశం పార్టీలో చేరేందుకు తేదీలు సిద్ధం చేసుకుంటున్నారన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మన్నేపల్లి రఘు, కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు గుద్దేటి చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై గ్రామస్తులతో 'కాకర్ల' చర్చ

ప్రజాశక్తి-ఉదయగిరి : వింజమూరు మండలం చాకలికొండ గ్రామ సమస్యల చర్చలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం చాకలికొండ గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం సంజీవని ఆరోగ్య రథంతో అందుతున్న వైద్య సేవలు గురించి కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, కాకర్ల సురేష్, సునీల్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కాకర్ల ట్రస్ట్ సిఇఒ. కాకర్ల వెంకట్, కూనల వెంకటేశ్వర్లు, మువ్వ బుజ్జయ్య, డబ్బుగుంట జనార్ధన్, దిండు మహేష్, ఉప్పలెద్దు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌బాబు నియామకంపై హర్షం

ప్రజాశక్తి-బిట్రగుంట : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రెండోసారి తులసి రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి కృషితో బిట్రగుంటకు చెందిన లేబర్ల సురేష్‌బాబును నియమించడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు ఎస్‌కె జహీర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్.సురేష్ బాబు సేవలను గుర్తించి రెండోసారి ఆయనకు రాష్ట్ర అధికార ప్రతినిధి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. బిట్రగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వలు, జిల్లా కార్యదర్శులు లాలం వెంకటేశ్వర్లు, బాబ్జాన్, ఆంథోని రాజ్, నాయకులు ఎస్‌కె జహీర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో నాగులవరం గ్రామస్తులు మాజీ సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు మనవరాలు కండ్లగుంట లక్షిత జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రంలో పిల్లలకు భోజనం, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రిరావు, తిరుపాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మైపాడు ఎపిఎ ఆధ్వర్యంలో "జనంలోకి మనం" అనే పోస్టల్ స్కీమ్స్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖ అమలు చేస్తున్న స్కీముల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మైపాడు పోస్టుమాస్టర్ లక్ష్మి, ఫిషరీస్ అసిస్టెంట్ మేనేజర్ లోహిధర్, మెయిల్ ఓవర్ స రఘురామరాజు జిపిఎంలు, జిజిపిఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో జాతీయ నులిపురుగుల వ్యాధి నివారణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ ముందుగా ప్రతిజ్ఞాపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజ లావణ్య, ఆరోగ్య విస్తరణాధికారి కలపాటి వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షాను, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలున్నారు.

అర్హులకు పథకాలందజేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి వాటి లబ్ధిని ప్రజలు పొందేలా చూడాలని ఎంపిపి అబ్దుల్ కలాం ఆజాద్ పేర్కొన్నారు. మండల పరిషత్ ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సిబ్బంది పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం అనే వాల్‌పోస్టర్లను బుధవారం జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. గత కొంతకాలంగా సమాజంలో మత్తుపదార్థాలకు బానిసలై, ముఖ్యంగా యువకులు అభివృద్ధికి దూరమవుతున్నారని, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అందుకు కారణమవుతున్న మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు "జమా తే ఇస్లామీ హింద్" నడుం కట్టిందని సదరు సంస్థ బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ బాధ్యులు మహబూబ్ బాషా, ఎమ్‌డి.రఫీ, అభిద్, సయ్యద్ జిలాని, దానిశాషా, మహిళా సభ్యులు ఫాతిమా, ఖుష్ణా, షాహినా పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పుల సవరణకు అవకాశం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఇటీవల విడుదల చేసిన సవరణ ఓటర్ల జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే సరిచేసుకునే అవకాశం ఉందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని రాజకీయ పార్టీల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఏం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలిన బాధ్యత ఉందని వారికి పలు సూచనలు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నెహ్రూ బాబు, బిఎల్‌ఒలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణ పరిధిలోని ఇంటి పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలని ఉదయగిరి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా తెలిపారు. బుధవారం స్థానిక బిట్-1 సచివాలయంలో ఆయన ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శిగా నూతన బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పట్టణవాసులు తమ దృష్టికి తీసుకురావాలని, పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు



ప్రజాశక్తి-బిట్రగుంట : అర్హులైన ప్రతి పేదవారికీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలను అందించారని విశ్వనాధరావుపేట సర్పంచ్ గండారి మంజుల పేర్కొన్నారు. విశ్వనాధరావుపేట పంచాయతీ పరిధిలో వేసిన జగనన్న లేఅవుట్లో కట్టుకుంటున్న లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సచివాలయం-2లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గండారి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా తదితరులున్నారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ వారి డైరీని జిల్లా హెడ్ ఎ.నాగరాజు బుధవారం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ హెడ్ (హౌసింగ్) నాగరాజు నెల్లూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.దయాకర్, కావలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంగరావు ప్రసాద్ పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ హెడ్ ఎ.నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని గృహ నిర్మాణాలను అన్నిటిని త్వరగా పూర్తి చేసి మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో జిల్లాను ప్రగతిని పూర్తిచేసే నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలను నిర్మించడంలో భాగస్వామ్యులై జిల్లాకి మంచిపేరు తెచ్చి రాష్ట్రంలో జిల్లాను ముందంజలో ఉంచాలని తెలియజేశారు. కార్యక్రమానికి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ జెఇస్ వర్కింగ్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ఏ ఎం మనోజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డి.వెంకటేశ్వర్లు, జిఇసిఆర్, కార్యదర్శులు కె.సి.పెంచలయ్య, డి.వి.సుబ్రమణ్యం, ఎస్‌కె.ముక్తార్ బాషా, పి.సురేష్ కుమార్, రామకృష్ణ, కె.మాధవయ్య, కె.రవి, ఇతరసభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం 'రమాబాయి'

ప్రజాశక్తి-కావలి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి భీమ్‌రావు అంబేద్కర్ మహిళలకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. బుధవారం కావలి తుమ్మలపెంట రోడ్డులోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పార్కులో రమాబాయి భీమ్‌రావ్ అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు రమాబాయి భీమ్‌రావు అంబేద్కర్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఎల్లంటి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు రమాబాయి భీమ్‌రావు అంబేద్కర్ ఎనలేని సేవలు అందించి, కుటుంబ వ్యవస్థకు ఆదర్శ ప్రాయురాలుగా నిలిచారన్నారు. అంబేద్కర్ బుద్ధ విహార్ కార్యదర్శి పూజల జయప్రకాశ్, రమాబాయి భీమ్‌రావ్ అంబేద్కర్ మహిళా మండలి అధ్యక్షురాలు గాయత్రి, కార్యదర్శి కోటేశ్వరీ, సామాజికవేత్త మాలకొండారెడ్డి, మహిళలు, బుద్ధవిహార్ సభ్యులు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలు చేసే వారికే ఓటు

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు : ఒపిఎస్‌ను అమలు చేసే వారికే తమ ఓటు అని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ అజెండా కావాలని ఆకాంక్షిస్తూ ఓట్ ఫర్ ఒపిఎస్ అనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఓట్ ఫర్ ఒ.పి.ఎస్. పోస్టర్లను యుటిఎఫ్ మండల ధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ప్రస్తుతం సిపిఎస్ బదులుగా తీసుకువచ్చిన జిపిఎస్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఒపిఎస్ సాధనే అజెండా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కలుస్తామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నింటిని కలుపుకొని ఒపిఎస్ సాధనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. మండల యుటిఎఫ్ సహాధ్యక్షులు ఒ.వి.సుబ్బారెడ్డి, కిరణ్, జి.శ్రీనివాసులు, హరికృష్ణ, రవి తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఓట్ ఫర్ ఒపిఎస్‌లో భాగంగా గోడ పత్రికలను మండలంలోని యుటిఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యుటిఎఫ్ పిలుపు మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న రాజకీయ పార్టీల నాయకులకు మాత్రమే ఓటు వేస్తామని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎల్‌వి నారాయణ, వి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీనిచ్చి ఇప్పుడు జిపిఎస్ విధానం తీసుకుని వచ్చారని, దానివల్ల ఉద్యోగులకు ఏమీ ఒరగదేదని, డిఎలు ఊసే లేదని, పిఆర్‌సి బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని, ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్ డబ్బులను ఉద్యోగులకు తెలియకుండానే తీసుకున్నా ప్రభుత్వం వాటిని జమచేయకుండా నష్టం కలిగించే విధంగా ఉన్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడసాని సుబ్బారావు, కరిముల్లా, హజరత్, దామోదరం, వెంకటేశ్వరరావు, ఉప్పు కొండయ్య పాల్గొన్నారు.

వరికుంటపాడులో..

విరాళాలిచ్చి ప్రజా ఉద్యమాలను బలపరచండి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరు పేటలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోలెపట్టి ప్రజల వద్ద విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ఉద్యమాల రథసారథి సిపిఎం అని అన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలలో అగ్ర భాగాన నిలబడి కార్మిక కర్షక రాజ్యాంగం కోసం సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలై ప్రధాన ఎజెండాగా సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ తరుణంలో సిపిఎం ఉద్యమాలకు తోడ్పాటు అందించాల్సిందిగా ప్రజలను కోరుతున్నామన్నారు. విరివిగా ప్రజలు ఆర్థికసాయం అందించాలని కోరారు. ప్రధానంగా ఇందుకూరుపేట మండలంలో ముదివర్తి, ముదివర్తిపాలెం కాజ్‌వే నిర్మాణం, మైపాడును పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పలుమార్లు సిపిఎం పార్టీ ధర్నా చేపట్టి తహశీల్దారుకు అర్జీ అందజేసినట్లు తెలిపారు. 6వమైలు నుండి మైపాడుకు నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాటే ప్రజా సమస్యలకు ప్రజల చేయూతగా హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆయనవెంట సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి వి ప్రసాద్, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, ఇందుకూరుపేట మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, మండల సిఐటియు నాయకులు చాన్‌బాషా, రైతుసంఘం నాయకులు తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, వెన్నువేణు, శరత్, మాల్యాద్రి, కోనేటి వెంకయ్య, రాము, ఇందుకూరుపేట ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జోలె పట్టిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నేను లోకేష్‌ను కలవలేదు..

- కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి



ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తాను కలిశాననే వార్తలో ఎలాంటి నిజం లేదని కందుకూరు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి స్పష్టం చేశారు. లోకేష్‌ను మహీధర్ రెడ్డి కలిశారంటూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రముఖ న్యూస్ ఛానల్‌లో వార్త ప్రసారమైంది. వైసిపి అధిష్టానం మహీధర్‌రెడ్డికి తిరిగి పార్టీ టికెట్ కేటాయించడంపై నాన్చుడు ధోరణి కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ వార్త నియోజకవర్గంలో కలకలం రేపింది. కందుకూరు నియోజకవర్గ పార్టీ టిక్కెటను వైసిపి అధిష్టానం ఈసారి వెనకబడిన తరగతులకు చెందిన వారికి కేటాయించాలని ఆలోచిస్తుందని మూడు వారాలుగా రాజకీయ ప్రచారాలు సాగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచార నేపథ్యంలోనే మహీధర్ రెడ్డి వైసిపిని వీడి టిడిపిలో చేరుతారనే పుకార్లు కూడా కొనసాగుతున్నాయి. ఈ పుకార్ల నేపథ్యంలోనే లోకేష్‌ను మహీధర్ రెడ్డి కలిశాడని సైకిల్ శిబిరానికి వత్తాసు పలికే ఒక ప్రముఖ టెలివిజన్ ఛానల్‌లో స్క్రోలింగ్ వార్త వచ్చింది. ఈ వార్తతో నియోజకవర్గంలోని వైసిపి శ్రేణులలోను టిడిపి కార్యకర్తల్లో ఒక్కసారిగా ఉలిక్కిపాటు వచ్చింది. టెలివిజన్ స్క్రోలింగ్ వార్త వచ్చిన వెంటనే పాత్రికేయులకు వందల సంఖ్యలో ఫోన్లు వచ్చాయి. ఇది నిజమేనా.. అంటూ పాత్రికేయులపై ప్రశ్నల వర్షం కురిసింది. దాంతో ప్రజాశక్తి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఎంఎల్ఎ మహీధర్ రెడ్డికి ఫోన్ చేసింది. తాను అసెంబ్లీ సమావేశంలో ఉన్నాననీ, స్క్రోలింగ్ వార్త నిజం కాదనీ ప్రజాశక్తితో మహీధర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాక స్క్రోలింగ్ వార్త ఇచ్చిన టెలివిజన్ చానల్‌తో ఈ విషయమై వెంటనే మాట్లాడతానని మహీధర్ రెడ్డి చెప్పారు. ఆ తర్వాత కొద్ది నిమిషాలకే టెలివిజన్ ఛానల్లో స్క్రోలింగ్ వార్త నిలిచిపోయింది. వాస్తవానికి బుధవారం ఉదయాన్నే కందుకూరు నుంచి మహీధర్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి అమరావతికి వెళ్లారు. మంగళవారం రాత్రి కూడా ఆయన కందుకూరు మండలంలోని ఆయన స్వగ్రామమైన మాచవరంలో ఉన్నారు. పైగా లోకేష్ హైదరాబాద్‌లో ఉన్నారు. అందువల్ల లోకేష్‌ను మహీధర్ రెడ్డి కలిసే అవకాశాలు లేవని తెలిసింది.

రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన తహశీల్దారు

ప్రజాశక్తి-సంగం : స్థానిక సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తహశీల్దార్ రమాదేవి పరిశీలించారు. రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ రాజనారాయణ, విఆర్‌ఒలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

జెవివి సైన్స్ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం సైన్స్ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలలో మూఢ నమ్మకాలను పారద్రోలడానికి, శాస్త్రీయ దృక్పథం వైపు మరల్చడానికి ఈ సైన్స్ వారోత్సవాలు దోహదపడతాయన్నారు. తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైస్కూల్ విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 6, 7 తరగతుల విద్యార్థులను జూనియర్లుగా, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్లుగా ఈ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. 12వ తేదీ వ్యాస రచన, 13న వక్తృత్వం, 14న చిత్ర లేఖనం, 15న శాస్త్రీయ / జానపద నృత్యం, 16న సందేశాత్మక పాటలు, 17న క్విజ్, 21న వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్‌ఎగ్జిబిషన్) పోటీలు, 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సాయంత్రం ఫాన్సీ డ్రెస్ (సైంటిస్టులు/జాతీయ నాయకులు/ పర్యావరణ వేత్తల వేషధారణ) పోటీలు కావలిలోని రెడ్‌క్రాస్ భవన్, ఆర్‌డిఒ ఆఫీస్ వద్ద నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ సైన్స్ వారోత్సవాల్ని విజయవంతం చేయడానికి అన్ని హైస్కూళ్ల యాజమాన్యాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని కోరారు. త్వరలో అన్ని వివరాలతో కూడిన పోటీపరీక్షల షెడ్యూలు విడుదల చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 13వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కళాజాత యాత్ర కావలి విశ్వోదయ బాయ్స్ హైస్కూల్ వద్దకు చేరుతుంది. ఈ సైంటిఫిక్ సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించే ఈ జాతాను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, జిల్లా కార్యదర్శులు, పాపిశెట్టి. జానకిరామ్, జి.కళ్యాణి, వేములపాటి. మాధవ, ఉపాధ్యక్షులు శ్రీకర్ల.వెంకయ్య, సి.కల్లయ్య, సహాయ కార్యదర్శులు సి.హెచ్.శారద, గాదిరెడ్డి. మురళి, గుణకల.శివయ్య, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.శివప్రసాద్, షేక్.రఫీ, ఎం.వి.ఎన్. ప్రసాదరావు, అమిరిశెట్టి.హజరత్తయ్య, మండవ. వెంకట రమణయ్య, వి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తోట వెంకటేశ్వర్లు

మోటివేటర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మార్చిలో జరుగనున్న 10, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలకు సంసిద్ధులు కావాలని ఆత్మకూరు తెలుగు భాష సేవాసంస్థ గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణరావు కోరారు. బుధవారం ఆయన మర్రిపాడు గ్రంథాలయ ఇన్‌ఛార్జి భాండాగారి నారాయణ రావు ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు విడివిడిగా మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. బట్టీపట్టి చదవకుండా పాయింట్స్ వారీగా చదవడం, వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, జింకు ఫుడ్స్, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, మంచినీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ తీసుకోవాలని, తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్స్‌కు దూరంగా ఉండి రాత్రివేళ మేలుకోవద్ద న్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, గుర్రం జాషువా, అబ్దుల్‌కలాం లాంటి వారి లక్ష్యాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. మోటివేటర్ నారాయణరావును జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంత రాజు, హైస్కూల్ హెచ్‌ఎం పద్మలత ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.

తహశీల్దారుగా చంద్రారెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : తహశీల్దార్ బదిలీలో భాగంగా వరికుంట పాడు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా పని చేస్తున్న తహశీల్దార్ శ్రీనివాసులు యథావిధిగా కొండాపురంకు వెళ్లారు. ఆయనస్థానంలో నరసరావుపేట ఆర్‌డిఒ ఆఫీసులో ఎఒగా విధులు నిర్వహిస్తున్న ఆళ్ల చంద్రారెడ్డి బుధవారం తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు.

'ఆశా'లపై నిర్బంధం

- ఎక్కిడికక్కడే అరెస్టులు

ప్రజాశక్తి-నెల్లూరు : ఆశావర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా రైళ్లు, బస్సులు, ఇతర ప్రయివేటు వాహనాల్లో తరలిపోతున్నారు. ధర్నాకు వెళ్లొద్దని నోటీసులు ఇచ్చిన పోలీసులు నిర్భంధాలకు దిగారు. మైపాడు, ఇందుకూరుపేటకు చెందిన ఆశా సిబ్బంది నెల్లూరు రైల్వేస్టేషన్‌కు రాగా 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు. స్టేషన్‌కు రావాలని పోలీసులు హుకుం జారీ చేశారు. సిఐటియు నాయకులు ప్రసాద్, తదితరులు పోలీసులతో మాట్లాడి, సొంత పూచికత్తుతో సంతకం పెట్టారు. నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, ఇతర ప్రాంతాల నుంచి రైలు మార్గంగుండా ప్రయాణించే వారిని అదుపులోకి తీసుకొనేందుకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు పోలీసులు వచ్చారు. ఇతర ప్రయివేటు వాహనాల్లో విజయవాడకు ఆశావర్కర్లు తరలివెళ్లారు.

అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేయడం తగదు

ఆర్‌డిఒకు వినతినిస్తున్న దళిత, గిరిజన నాయకులు

ప్రజాశక్తి-కావలి : స్థానిక శాసనసభ్యుల వల్ల పోలీసు అధికారులు అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేయడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందించారు. అందుకు స్పందించిన ఆర్‌డిఒ, డిఎస్‌పి, కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ ప్రతి అట్రాసిటీ కేసులో కావలి డివిజన్‌లో స్థానిక శాసనసభ్యులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసు కట్టకుండా చేస్తున్నారని తెలిపారు. జనవరి 23వ తేదీన బట్రకాగొల్లులో జరిగిన యానాది కులస్థుడు అయిన చేవూరి సురేష్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు దాడిచేసి, తలపై పెద్దగాయం చేయగా, హాస్పటల్లో ఇప్పటికీ చికిత్స పొందుతున్నారని తెలిపారు. అయినా అల్లూరు ఎస్ఐ కేసులు కట్టలేదన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్థానిక శాసనసభ్యుల ఒత్తిడి వల్ల కేసులు కట్టడం లేదన్నారు. రాజకీయ ఒత్తిడి తాము తట్టుకోలేమని అల్లూరు ఎస్ఐ చెబుతున్నారని తెలిపారు. అలాగే జనవరి 24న ఇస్కపల్లి గ్రామానికి చెందిన గాలి నివాస్ అనే దళితుడిని అల్లూరు ఎస్‌బిఐలో రికవరీ అధికారిగా ఉన్న అతన్ని తరిమితరిమి కొట్టారని, బ్యాంక్‌లో కూడా కొట్టారని తెలిపారు. అయినా కూడా వారిపై కేసు కట్టకుండా ఉంటున్నారని, ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ విధంగా కావలి డివిజన్‌లో దళిత, గిరిజనులు అట్రాసీటి కేసులు ఫిర్యాదు చేస్తే కేసులు కట్టనీయకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి నాలుగురోజుల క్రితం వర్చువల్ మీటింగ్‌లో మాట్లాడుతూ దళితులకు ద్రోహం జరిగింది వాస్తవమేనని అట్రాసిటీ కేసుల్లో అత్యుత్సాహం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చారని, అట్రాసిటీ కేసుల్లో పూర్తిగా విఫలమయ్యామని వారికి క్షమాపణ చెబుతున్నామని తెలిపినట్లు తెలిపారు. వాస్తవంగా స్థానిక శాసనసభ్యులు అట్రాసిటీ కేసులను నీరుగారుస్తున్నారని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ.500 ఇస్తే ఓట్లు వేస్తారని తెలపడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో కోవూరు బాబు, గిరిజన నాయకుడు చౌటూరి వెంకటరత్నం, ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, గాలి రాజ, డాక్టర్ వేణుగోపాల్, కాకిమల్లి, మస్తానయ్య, ముక్కు మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి : ఇస్లాంపేట ప్రాంతంలో సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసి, రహదారి నిర్మాణం చేయించిన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలని ఇస్లాంపేట మసీద్ పెద్దలు పఠాన్ రహంతుల్లా అక్కడ ప్రాంత ప్రజలు తెలియజేశారు. ఆయనకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఎంఎల్ఎ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పర్యటించడంతో మసీదు పెద్దలు, స్థానికులు రహదారి కావాలని ఎంఎల్‌ఎను కోరగా స్పందించిన ఆయన తక్షణమే రహదారి నిధులు మంజూరు చేయించారని పెద్దలు తెలియజేశారు. ఎంఎల్‌ఎకు అండగా ఉంటామని మసీద్ ఇమామ్ షేక్ అప్రోచ్, షేక్ జమీర్, సయ్యద్ ఇంతియాజ్ తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆత్మకూరు ఆర్‌టిసి డిపో నుంచి గవర్నమెంట్ హై స్కూల్ వరకు విద్యార్థులు, ఆర్‌టిసి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ అధికారి రాములు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ప్రమాదాలు జరగకుండా కొన్ని సూచనలు ఇచ్చారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, మత్తు పానీయాలు సేవించి వాహనం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా రహదారిలో గాయపడిన వారిని సమీప హాస్పిటల్‌కు చేర్పించాలన్నారు. వారిని చేర్పించినచో గుడ్ సమ్మరిటన్ ద్వారా రూ.5వేలు పారితోషకం పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. హాస్పిటల్లో చేర్పించిన వారికి ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండవని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంవిఐ రాములు, ఎపిఎస్‌ఆర్‌టిసి డిఎం కరిమున్నిషా , వారి సిబ్బంది ఎంవిఐ ఆఫీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా ఎంకెఆర్ పాఠశాలలో ఆర్‌టిఒ బాలమురళీకృష్ణ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై, వాహన డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలను అందజేస్తాం..

మాట్లాడుతున్న క్యావక్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : తాను ఎంఎల్‌ఎగా గెలిచిన వెంటనే ఇళ్ల స్థలాలు లేని అంబేద్కర్ కాలనీలోని మోడల్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలను అందజేస్తానని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి 11వ వార్డు ప్రజలకు హామీనిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలు, పట్టణంలోని పలు వార్డుల ప్రజలు క్రిష్ణారెడ్డిని బొకేలతో, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం వద్ద మూడవ రోజూ జనజాతర తలపించింది. అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. పెద్దఎత్తున విచ్చేస్తున్న కార్యకర్తలను, నాయకులను, అభిమానులను ఆయన ఆప్యాయంగా పలకరిస్తున్నారు.

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. FAMILY COURT-CUM-III ADDITIONAL DISTRICT JUDGE AT NALGONDA
I.A.NO. 508 OF 2023
IN
O.P.NO. 151 OF 2021

Between:
Poleni Parvathamma & another.
...Petitioners/Petitioners
AND
The TSRTC, Musheerabad, Hyderabad & others.
...Respondents/Respondents.

To
R-4 S.Venkateswarlu S/o Venkataiah, Occ: Owner of Lorry cum Tanker No.AP-26-TE-1149, Narasaraopet, Nellore District.

Take notice that the petitioners have filed the above O.P. Under Section 166 Read with Section 140 of the M.V.Act.1988 for grant of compensation against you and another. The said case is posted to 28-02-2024 for your appearance.

Hence you are hereby directed to appear in person or through Advocate before the court on 28-02-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//
Nalgonda,
Dt.07-02-2024
MEREDDY NARSIMHA REDDY,
MODDU SRINIVSAS REDDY,
Advocates, Nalgonda.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
I.A.No. 1292 / 2022
I.A.No. 767 / 2022
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – పిటిషనరు
Vs
వేళ్ళ రమేష్ బాబు,
వగైరాలు – రెస్పాండెంట్లు

నోటీసు

టు,
R1. వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
R2. వేళ్ళ లక్ష్మీ ప్రీతి, తండ్రి **రమేష్ బాబు,**
R3. వేళ్ళ వెంకట రమేష్ బాబు, తండ్రి **ప్రసాద్ రావు**
R1 to R3 ల నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు I.A.No. 767 / 2022 in O.S.No.775/2022 నందు రెస్పాండెంట్లు 2 మరియు 3 లను, 2 మరియు 3వ రెస్పాండెంట్లుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన I.A.No.1292 / 2022 in I.A.No.767/2022 in O.S.No.775/2022 నందు మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జున రావు**
08-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
I.A.No. 1291 / 2022
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – పిటిషనరు
Vs
వేళ్ళ రమేష్ బాబు,
వగైరాలు – రెస్పాండెంట్లు

నోటీసు

టు,
R1. వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
R2. వేళ్ళ లక్ష్మీ ప్రీతి, తండ్రి **రమేష్ బాబు,**
R3. వేళ్ళ వెంకట రమేష్ బాబు, తండ్రి **ప్రసాద్ రావు**
R1 to R3 ల నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్ నందు రెస్పాండెంట్లు 2 మరియు 3 లను సదరు దావా నందు 2 మరియు 3వ ప్రతివాదులుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన సదరు I.A.No.1291 / 2022 in O.S.No.775/2022 నందు మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జున రావు**
08-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
I.A.No. 767 / 2022
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – పిటిషనరు / వాది
Vs
వేళ్ళ రమేష్ బాబు – రెస్పాండెంటు / ప్రతివాది

నోటీసు

టు,
వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనరు మీపై దాఖలు చేసిన I.A.No. 767 / 2022 నందు మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జున రావు**
08-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
O.S.No. 775 / 2022

అన్నం గోవిందేశ్వరి – వాది
Vs
వేళ్ళ రమేష్ బాబు – ప్రతివాది

దావా సమను

టు,
వేళ్ళ రమేష్ బాబు, తండ్రి **సుబ్బయ్య,**
నివాసం : చినపవని గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది మీపైన దావా పరిహారం నకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు దావా నందు మీయొక్క దావా సమను నిమిత్తం శ్రీయుత కోర్టువారు సదరు కేసును **తే12-02-2024ది**నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు అనగా **తే12-02-2024ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **తే12-02-2024ది**
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
కందుకూరు **యం.మల్లికార్జున రావు**
08-02-2024 బి.కాం., బి.యల్.,
పిటిషనరు తరపు న్యాయవాది

రక్తదానం చేస్తున్న దృశ్యం

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రక్తం దానం చేయడమంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేయడమేనని రెడ్ క్రాస్ ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని ఈదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రెడ్ క్రాస్, ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కరయ్య. ఎన్జిసి ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితానికి ప్రాణదానం చేయడమే నన్నారు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని తెలిపారు. రక్తం గ్రూపులు వేరైనా..రంగు మాత్రం ఒక్కటేనని రక్తదానం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం. సకాలంలో రక్తం అందక ఎందరో చనిపోతున్నారని తెలిపారు. ఎందరో.. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుందని చెప్పారు. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవు తుందని పేర్కొన్నారు.

సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని వారు తెలిపారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చున్నారు. రక్తదానం ప్రాణదానమని దీని ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థుల రక్త నమూనాలు సేకరించడంలో తోడ్పడిన రెడ్ క్రాస్ సిబ్బంది స్థానికులకు సహచర ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సిఎం జగన్

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:

మహిళా పక్షపాతి సిఎం జగన్మోహన్‌రెడ్డి అని నెల్లూరు వైసిపి నగర ఇన్‌ఛార్జి ఎండి ఖలీల్ తెలిపారు. కెపిఆర్ కళ్యాణ మండపం మైపాడు రోడ్ లో బుధవారం జరిగిన ఆసరా ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పథకంలోనూ మహిళలకు అవకాశాలు కల్పించారని నెల్లూరు నగర అభివృద్ధికి అనిల్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. తనను నెల్లూరు నగర సమన్వయ కర్తగా నియమించినందుకు రుణపడి ఉంటానన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలను అందించగలన న్నారు. మన ఎమ్మెల్యే అనిల్ కుమార్ సిఎం జగన్మోహన్ రెడ్డి పెట్టిన బాధ్యతను నిర్వహిస్తానని, మీ అందరి కషి వల్ల నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేను మీ అందరికీ సేవలు అందిస్తానన్నారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి. రవిద్ర మాట్లాడుతూ మన మెప్మా లో ఇప్పటికి 7341 సంఘాలకు 218 కోట్ల 29 లక్షల అందించారని ఇప్పుడు నాలుగో విడతలోనే మనకి 56.78 కోట్లు మొత్తం అందించారన్నారు. జగనన్న మహిళా మార్ట్లు త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు ఈ మార్కెట్లో మన ప్రైడక్ట్స్ ఆన్లైన్లో అందుపరు స్తున్నామని తెలిపారు కార్యక్రమానికి సిటీ కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జులు, పట్టణ సమైక్య అధ్యక్షులు, శైలమ్మ, భవాని, సుహాసిని, శాంతి పాల్గొన్నారు,

వైసిపి నాయకులపై టిడిపి విమర్శలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వ్యవసాయ శాఖ మంత్రి కాకా ణి గోవర్ధన్ రెడ్డి అనుచరులను టీడీపీ అధ్యక్షులు సన్నారె డ్డి సురేష్ రెడ్డి ఆలీబాబా 40 దొంగలు అంటూ దొంగలతో పోల్చుతూ ఘాటు విమర్శలు చే శారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై మండల వైసీపీ నాయకులు ఘాటైన పదజాలంతో విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సంద ర్భంగా బుధవారం మీడి యా సమావేశంలో మాజీ మం త్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రె డ్డిపై వైసీపీ నాయకులు చేసిన విమర్శలను మండల పార్టీ అధ్యక్షులు సన్నా రెడ్డి సురేష్ రె డ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్య దర్శి కొణతం రఘుబాబు, స ర్పంచ్ ఇంగిలేల వెంకట చైత న్య కుమార్ తదితరులు తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూగుల్ లో కోర్టు దొంగలు ఎవరని సర్చి చేస్తే మీ నాయకులు, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరు వ స్తుందని ఏద్దేవా చేశారు. దొంగ లు, నేరస్తుల కోసం కోర్టులు ఏ ర్పాటు చేస్తే కోర్టులోనే చోరికి మంత్రి కాకాణి పాల్పడి జిల్లా ప్రజల పరువు తీశారని టీడీపీ నాయకులు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

విమర్శించారు. మంత్రి కాకాణిపై కేసు ఇంకా కో ర్టులోనే ఉందన్న విషయాన్ని తెలుసుకోవాలని సూచించా రు. న్యాయమూర్తి కోర్టులో జ రిగిన చోరీ విచారణపై హై కో ర్టును ఆశ్రయించడంతో సిబిఐ విచారణకు ఆదేశించారే తప్ప కేసు కొట్టేయలేదన్న విషయం వైసీపీ నాయకులు తెలుసుకుం టే మంచిదని గుర్తు చేశారు. మంత్రి గోవర్ధన్ రెడ్డిపై కో ర్టు కేసు కొట్టేసిందని వైసీపీ నా యకులు చంకలు గుద్దుకోవ డం, సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అవహేళ న చేశారు. అంతేకాకుండా ఇ సుక, గ్రావెల్, మైనింగ్ తదితర కుంబకోణాల్లో మంత్రి కాకాణి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయాన్ని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని హితవు చె ప్పారు. ప్రభగిరిపట్నం కొండ నుంచి ఒక్క రాయి తీసినా తల కోసుకొంటానని నాడు చె ప్పి నేడు ఏకంగా కొండనే మం త్రి గోవర్ధన్ రెడ్డి మాయం చేశా రని టీడీపీ నాయకులు విమ ర్శించారు. మ రోసారి సోమిరెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామ ని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మ, ఇంగిలాల పెంచ లయ్య, ఊటుకూరు అవినాష్, శ్రీనాథ్, టి. శ్రీనివాసులు, షేక్ అల్తాఫ్, పాముల శాంతివర్ధ న్, తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు సృష్టిస్తున్నారు..

బిఎల్‌ఒలు జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసీపీ నాయకుల ప్రోద్బలంతోనే బిఎల్ఒలు దొంగ ఓట్లు సష్టిస్తున్నారని.. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేసిదొంగ ఓట్లను తొలగించాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ ఆరోపించారు. ఈనెల 15లోగా ఓటరు జాబితాను నిస్పక్షపాతంగా తయారు చేయకపోతే...ఇందుకు కారకులైన ప్రతి ఒక్కరినీ కోర్ట్ మెట్లు ఎక్కిస్తానని బిఎల్ఒలను హెచ్చరించారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... ఆయన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి... నెల్లూరు నగరం 16వ డివిజన్‌లోని చిల్డ్రన్స్ పార్క్.. సాయిబాబా గుడి తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు.డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి బాణాసంచా కాల్చి...ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు అండగా నిలవాలని ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్ కి

ఓటరు లిస్టును పరిశీలిస్తున్న నారాయణ

వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ప్రజలందరూ నగరాన్ని అభివద్ధి చేయాలని కోరుతున్నారన్నారు. వచ్చేది మీ ప్రభుత్వమే...సిటీలో మిగిలిపోయిన 15 శాతం పనులను పూర్తి చేయాలని వారు కోరుతున్నారని చెప్పారు. అధికారంలోకి రాగానే... ఖచ్చితంగా మిగిలిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్ పూర్తయితే..దోమలు లేని నగరంగా మారుతుందన్నారు. ముఖ్యంగా ఓటర్ వెరిఫికేషన్ ను కలెక్టర్, కమిషనర్లు బిఎల్ఒల ద్వారా చేయిస్తున్నారని తెలిపారు. అందుకు...మా పార్టీకి సంబంధించిన బీఎల్ఏలు కూడా సపోర్ట్ చేస్తున్నారన్నారు. మొత్తం సిటీలో 248 బూత్‌లు ఉన్నాయని...వాటికి 248 మంది బూత్ లెవల్ ఏజెంట్లు ఉన్నారన్నారు. అదే విధంగా ప్రభుత్వం తరపున 248 మంది బీఎల్‌వోలు కూడా ఉన్నారన్నారు. గత సంవత్సరం నుంచి ఇంత పకడ్బందీగా సర్వే చేస్తున్నా...ఇంకా తప్పులు తడకలు ఉండడం చాలా బాధాకరమన్నారు. ప్రతీ రోజు...మా కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్ పెట్టుకొని...మన పార్టీకి దొంగలు ఓట్లు ఉండకూడదని...వేరే పార్టీ వాళ్లకి కూడా దొంగ ఓట్లు లేకుండా చూడాలని...ఓటరు జాబితాను నిస్పక్షపాతం చేయాలని చెబుతూనే ఉన్నానని తెలిపారు. కానీ...నిన్న వచ్చిన ఫైనల్ లిస్ట్ లో 2262 ఓట్లు డబులింగ్ ఎంట్రీలు ఉండడం దారుణమన్నారు. నేను నిన్న ఒక్క రోజే 290 ఇళ్లు తిరిగానని, సంవత్సరం నుంచి వెరిఫికేషన్ చేస్తూ...270 ఇళ్లను వెరిఫికేషన్ చేయలేకపోతున్నారంటే...ఇది రాజకీయ ప్రమేయమని ఆరోపించారు. కేవలం వైసీపీ నాయకుల ప్రోద్బలంతోనే వాళ్లు దొంగ ఓట్లు సష్టిస్తున్నారని విమర్శించారు. బీఎల్‌వోలందరూ చిన్న చిన్న ఉద్యోగులని...ఇబ్బంది పడవద్దని.. హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 16వ డివిజన్ అధ్యక్షుడు పెనుబర్తి సాయిరాం,వైస్ ప్రెసిడెంట్ మస్తానయ్య, జనరల్ సెక్రటరీ మురళి మోహన్,యూనిట్ ఇన్‌ఛార్జి కేవీ రెడ్డి,షేక్ హనీఫ్, బూత్ కన్వీనర్ సాయి ప్రసాద్, త్రినాధ్, కృష్ణ ,శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దొరబాబు కుటుంబానికి సోమిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు పంచాయతీ నడిమి పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పామంజి దొరబాబు కుటుంబాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పరామర్శించారు. దొరబాబు తండ్రి నరసింహ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈ విషయం చంద్రమోహన్ రెడ్డి బుధవారం దొరబాబును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు సోమిరెడ్డి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కంజి సాయిరాం, భక్తాని రామాంజనేయులు, ఆవుల మునిరత్నం, గంగాధర్, దండువాసు, పామంజి రమణయ్య, అక్కంగారి నాగూర్, బైనబోయిన శ్రీనివాసులు, సుధాకర్ తదితరులున్నారు.

నిరుపేదల కల నెరవేరుస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

అర్హులైన ప్రతి పేదవానికీ సొంత ఇల్లు ఇవ్వడమే పొంగూరు నారాయణ లక్ష్యమని అందుకు ప్రతి అడుగు ప్రజాసేవ శ్రేయస్సు కోసమేనని పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.నెల్లూరు నగరం 40వ డివిజన్‌లోని కోనేటి మెట్ట, శివాలయం సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబుష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం ఆమె నిర్వహించారు. తొలుత డివిజన్ నాయకులు, మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌లోని ప్రతి ఇంటికెళ్లి...ఈ సారి నారాయణకు అండగా నిలవాలని అభ్యర్థించారు. నారాయణ సారిని గెలిపించుకొని తీరుతాం...ఆయన వస్తేనే...మా పేదలందరికి సొంత ఇల్లు వస్తాయ్...మా బిడ్డల భవిష్యత్ కూడా బాగుంటుందని చెబుతుండడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఏ డివిజన్‌కి వెళ్లినా మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రతీ నిరుపేదకి సొంతు ఇల్లు, దోమలు లేని నెల్లూరు నగరం, ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్ పూర్తి చేయడమే నారాయణ కల అన్నారు. ఖచ్చితంగా 2024లో ఆయన అధికారం చేపట్టకగానే.. ఆ కలను సాకారం చేస్తారన్నారు. త్వరలో నెల్లూరు నగరాన్ని ఐడెల్ సిటీగా ఫ్యూచర్‌లో చూడబోతున్నామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు భద్రతా చర్యలు చేపట్టాలి..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు..పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను కల్పించి ఓటర్లంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఎన్నికల విభాగం అధికారులకు సూచించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరిగేలా కేంద్రాలలో అన్ని వసతులను కల్పించాలన్నారు .ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, బారికేడ్ల నిర్మాణం, మార్గ నిర్దేశక సూచికలు, విద్యుత్ సదుపాయం, వద్దులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక వీల్ చైర్లు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా రక్షణ ఏర్పాట్లు, తదితర మౌలిక వసతులను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలని, పాత భవనాల స్థానంలో ఇతర భవనాలను ఎంపిక చేయాలన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, ఇంటర్నెట్, టెలిఫోన్ సదుపాయాలు పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే మార్గాలు, రోడ్లు, పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు.క్లెయిమ్ లు, అభ్యంతరాలను పున్ణపరిశీలించి ఓటరు జాబితాలో సవరణలను పారదర్శకంగా చేపట్టాలని, 6,7,8, ఫామ్స్ ను పూర్తి స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.సూపర్వైజర్‌లు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసుకోవాలని, అసిస్టెంట్ ఎలెక్టోరల్ అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమయితే ఏ.ఈ.ఆర్.ఓ లు, ఎలక్షన్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓలు దేవీ కుమారీ, అర్బన్ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మాధవి, ఎలెక్టోరల్ అధికారులు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్